**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : 28.11.2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : అర్హులైన వారందరిని ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకంలో ఎంపిక చేయాలని కోరుతూ....**

స్వంత ఇళ్ళు లేని నిరుపేదలు ఇళ్ళ కోసం అనేక సంవత్సరాలుగా అధికారులను, ప్రజాప్రతినిధులను కలుస్తూ తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వస్తున్నారు. ఎట్టకేలకు వచ్చే సంవత్సరంలో రాష్ట్రవ్యాపితంగా 19 లక్షల ఇల్లు నిర్మిస్తామని మీరు అసెంబ్లీలో ప్రకటించారు. వెంటనే చర్యలు తీసుకోవాలని హౌసింగ్‌శాఖకు ఆదేశాలు ఇచ్చినట్లుగా ప్రకటించారు.

గత ప్రభుత్వ కాలంలో మూడు విడతలుగా అర్హులను ఎంపిక చేసి ఇందిరమ్మ గృహనిర్మాణ పథకాన్ని ప్రారంభించారు. గత ప్రభుత్వాలు ఇందిరమ్మ అన్ని విడతలకు సంబంధించి గ్రామీణ ప్రాంతంలో 19,23,241మంజూరు చేయగా కేవలం 22.56% మాత్రమే (4,33,926) పూర్తి అయ్యాయి. ఇందుకు 6335.58 కోట్లు ఖర్చు చేశారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో 2,61,983 మంజూరు కాగా16.7 % మాత్రమే (43,997) పూర్తి కాగా ఇందుకు 1200.46 కోట్లతో ఖర్చు చేశారు. మొదటి విడత కొంత మేరకు ఇళ్ళ నిర్మాణం జరిగింది. రెండవ విడత కింద ఎంపికైన వారిలో కొందరు పునాదులు, మరికొందరు గోడలు కట్టుకున్నారు. బిల్లులు సకాలంలో రాకపోవడం, ప్రభుత్వం ఇచ్చే మొత్తం సరిపోకపోవడం, రాష్ట్ర విభజన వల్ల నిర్మాణాలు నిలిచిపోయాయి. మూడవ విడత కింద ఎంపికైన వారికి స్థలాలు సేకరించి జిరాక్స్ పట్టాలు మాత్రం పంపిణీ చేసారు. మూడవ విడత కింద ఎంపికైన వారికి ఒక్క ఇల్లు నిర్మించడానికి కూడా ప్రభుత్వం సహాయం చేయలేదు. ప్రస్తుతం మీరు ప్రకటించిన ఎన్‌టిఆర్ గృహనిర్మాణ పథకానికి వీరందరూ అర్హులు. అయితే ఇందిరమ్మ పథకానికి అర్హులైన వారి జాబితాను, వారికి ఇచ్చిన పట్టాలను రద్దు చేసి కొత్తగా జన్మభూమి కమిటీల ద్వారా అర్హులను ఎంపికచేయమని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం భావ్యం కాదు. గతంలో ఎంపికైన లబ్దిదారుల్లో అనర్హులుంటే విచారణ జరిపి అటువంటి వారిని రద్దు చేయవచ్చు కానీ మొత్తంగా రద్దు చేయడం సరికాదు.

ఇలా రద్దయిన అర్హులు రాష్ట్ర వ్యాపితంగా 11,36,000 మందికి పైగా వున్నారు. ఒక్క అనంతపురం జిల్లాలో 3,36,000 మందిని ఇందిరమ్మ ఇళ్ళకు అర్హులుగా ఎంపిక చేసారు. అందులో ఇప్పటి వరకు పూర్తయిన ఇళ్ళు కేవలం 1,06,408 మాత్రమే. మిగిలిన 2 లక్షల 30 వేల మంది అర్హులకు ఇళ్ళ నిర్మాణం జరగలేదు. బేస్‌మెంట్ కంటే దిగువన 22,927, ఆర్‌సి లెవెల్‌లో 2,23,929 ఇల్లు నిలిచిపోయి ఉన్నాయి. దీనికితోడు అనేక సంవత్సరాలుగా నివాసం వున్నా గతంలో ఇచ్చిన పట్టాలను రద్దు చేస్తున్నారు. అక్కడ పేదలు ఇల్లు నిర్మాణం చేసుకొని ఆధార్, ఓటరులిస్టులో వున్నప్పటికి వారి పట్టాలను రద్దు చేసారు. గుత్తిలో జెడ్.వీరారెడ్డి కాలనీకి గత ఐదు సంవత్సరాల క్రితం ఇచ్చిన 620 పట్టాలను ఇప్పుడు రద్దు చేస్తూ తహసీల్దారు గారు నోటీసు ఇచ్చారు. ఇలా రాష్ట్రంలో చాలా చోట్ల జరుగుతున్నది. ఇది ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది.

కావున గతంలో ఇందిరమ్మ ఇళ్ళ పథకానికి ఎంపికైన అర్హులందరికి ఎన్‌టిఆర్ గృహ నిర్మాణంలో ఇళ్ళు నిర్మించాలని, ఇప్పటికే పట్టాలు ఇచ్చిన కాలనీలకు పట్టాలు రద్దు చేయరాదని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి